క్లుప్తంగా

సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకాలు

అంబాజీపేట: శ్రావణ మంగళవారం పురస్కరించుకుని మాచవరంలో వేంచేసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకుడు మాచరి సూరిబాబు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వరునికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మామిడికుదురు: ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశామని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో 10 వలంటీర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. మొగలికుదురులో నాలుగు, నగరంలో ఒకటి, పెదపట్నంలో మూడు, పెదపట్నంలంకలో రెండు వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 26న పరిశీలిస్తామని చెప్పారు. 28న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, 29న ఎంపికైన అభ్యర్థుల పేర్లను ప్రకటించి వారికి సమాచారం అందిస్తామన్నారు. 30న శిక్షణ ఇస్తామని, 31వ తేదీ నుంచి విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఎంపీడీఓ తెలిపారు.

సహాయం అందించాలి

మామిడికుదురు: గత నెలలో వచ్చిన గోదావరి వరదల వల్ల ఇబ్బంది పడిన పెదపట్నంలంక గ్రామంలో ఇంకా కొంత మందికి రూ.రెండు వేలు సహాయం జమ కాలేదని వాటిపై పరిశీలన చేయాలని కోరుతూ స్థానిక ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య మంగళవారం తహసీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. డబ్బులు జమ కాని వారికి కూడా సహాయం అందించి వారిని ఆదుకోవాలని కోరారు. దీనిపై పరిశీలన చేస్తామని తహసీల్దార్ చెప్పారు.

గృహ సారథులకు ఉచిత బీమా సౌకర్యం

పి.గన్నవరం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు, పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న గృహ సారథులు, కన్వీనర్లకు సీఎం జగన్ ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నారని నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ముంగండపాలెం, కె.ముంజవరం, ఆర్.ఏనుగుపల్లి గ్రామాల్లో మండలశాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉచిత బీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్‌లు తోలేటి బంగారునాయుడు, దొమ్మేటి పార్వతి, సొసైటీ అధ్యక్షుడు కుంపట్ల గోవిందరావు, ఎంపీటీసీ కొల్లే సూర్యనారాయణ, పార్టీ నాయకులు దొమ్మేటి వెంకట శివరామన్, దొమ్మేటి దుర్గారావు, దేశిరాజు సీతారామయ్య, సాధనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక చేసిన క్రీడా మైదానాల్లో పోటీలు

అంబాజీపేట: మండలంలో అనుకూలంగా ఉన్న క్రీడా మైదానాల్లో ఆటల పోటీలను సక్రమంగా నిర్వహించేలా పీడీలు, పీఈటీలు బాధ్యత తీసుకోవాలని ఎంఈఓ మోకా ప్రకాష్ అన్నారు. అంబాజీపేట మండల రిసోర్స్ భవనంలో ఆడుకుందాం ఆంధ్రాలో భాగంగా పీడీ, పీఈటీలతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంఈఓ ప్రకాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను త్వరలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. 17 ఏళ్లు నిండిన వారికి ఖోఖో, కబడ్డీ, షటిల్, క్రికెట్, వాలీబాల్ క్రీడలను గ్రామ స్థాయిలో నిర్వహించాల్సి ఉందన్నారు. అందుకుగాను గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు అనువుగా లేని కారణంగా సమీపంలో ఉన్న మైదానాలను ఎంపిక చేశామన్నారు. అంబాజీపేట, పుల్లేటికుర్రు, ముక్కామల, తొండవరం, గంగలకుర్రు అగ్రహారం జెడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణాల్లో పీడీ, పీఈటీల పర్యవేక్షణలో పోటీలు నిర్వహిస్తారన్నారు. గ్రామీణ స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపికవుతారని ఎంఈఓ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

సఖినేటిపల్లి: మండలంలోని అంతర్వేదిపాలెం శివారు అడ్డాలపాలెం ఓసూరివారి చెరువుగట్టున సోమవారం శ్రీరత్న కళాయూత్ ఆధ్వర్యాన అమలాపురానికి చెందిన మిడ్ యునైటెడ్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వివిధ విభాగాలలో రోగులకు వైద్య పరీక్షలను వైద్యులు చేశారు. స్వర్ణ భారతి రియల్ ఎస్టేట్ ఎండీ దొండపాటి రాజారావు స్పాన్సర్ చేసిన మందులను వైద్య సిబ్బంది ఉచితంగా రోగులకు అందజేశారు. రోగులకు వైద్య సేవల్లో స్థానిక సంఘ పాస్టర్, సంఘ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

శాంతియుత నిరసన

అంబాజీపేట/పి.గన్నవరం: ఏపీ సమగ్ర శిక్షణలో 13 ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని మండల కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘ నాయకులు కోరారు. అంబాజీపేట ఎమ్మార్సీ భవనం వద్ద మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో శాంతియుత నిరసన చేపట్టారు. విద్యార్హత, పని అనుభవాన్ని బట్టి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం జగన్‌కి వివరించాలంటూ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరావు, ఎంపీడీఓ, ఎంఈఓలను వినతి పత్రం అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన

- ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- రావులపాడులో గడప గడపకూ..


రావులపాడులో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి


కాట్రేనిపాడులో మహిళకు పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

రావులపాలెం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో పాలన సాగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రావులపాడులో శివాలయం వీధి, రామాలయం వీధి, గౌడ్స్ వీధి, చౌదర్ల వీధి తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగన్ సీఎం అయిన నాటి నుంచి నేటి వరకు అందించిన సంక్షేమ పథకాల వివరాలను వివరించి, ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రూ.20.50 లక్షల ఉపాధిహామీ నిధులతో నూతనంగా నిర్మించిన భారత నిర్మాణం సేవా కేంద్రం (హెల్త్ సెంటర్) భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, సర్పంచ్ మట్టా సత్యదేవి, ఎంపీటీసీ దిడ్ల ఆశా, బాబ్జీ, కిషోర్, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, కార్యదర్శి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా ఏపీ: ఎమ్మెల్యే రాపాక

రాజోలు: సీఎం జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం కాట్రేనిపాడులో గడపగడపకూ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాపాక నిర్వహించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేశామన్నారు. ఎలాంటి లంచాలకు, బ్రోకర్లకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సుభిక్ష పాలనతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే రాపాక దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబ్జి, పార్టీ నాయకులు పైడిపర్తి రామారావు, దార్ల పెదబాబు, యెనుముల నారాయణస్వామి, కంచి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం


మోరిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధి ప్రభుత్వం తగిన ప్రాధాన్యమిస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం ప్రోగ్రాంలో మంజూరైన రూ.20 లక్షలతో చేపట్టనున్న 5 సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ పి.లక్ష్మీ పద్మమంగతాయారు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇంజేటి శామ్యూల్‌రాజు, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు సీహెచ్ రాంబాబు, నాయకులు జాన శంకరరావు, సీహెచ్ రెడ్డి, ముప్పర్తి త్రిమూర్తులు, గెడ్డం అమ్ములు, వలవల రాంబాబు, జాన సునీల్ పాల్గొన్నారు.

దిగివచ్చిన టమాటా


అంబాజీపేటలో కూరగాయల దుకాణం

అంబాజీపేట: సామాన్యుడికి టమాటా ధరలు అందుబాటులోకి వచ్చాయి. అంబాజీపేట, కొత్తపేట, రావులపాలెం, పి.గన్నవరం, రాజోలు తదితర మండలాల్లో నిర్వహించిన వారపు సంతలో ఈ వారం కూరగాయలు ధరలు సామాన్యుడికి అందుబాటులోనే ఉన్నాయి. నిన్నటి వరకు రూ.160 నుంచి రూ.200 వరకు ధర పలికిన టమాటాలు గత వారం రోజుల నుంచి కిలో రూ.50కి పడిపోయింది. దీంతో కొనుగోలుదారులు టమాటాల కోసం ఎగబడ్డారు. కాగా బీరకాయలు మాత్రం కిలో రూ.60 ధర పలికింది. ఉల్లిపాయలు రూ.30, బెండకాయలు రూ.40, బంగాళదుంపలు రూ.30, దొండకాయలు రూ.40, వంకాయలు రూ.60, చిక్కుడుకాయలు రూ.80, కాకరకాయలు రూ.60, అల్లం కేజీ రూ.120 చొప్పున విక్రయిస్తున్నారు.

ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు


కొత్తపేటలో రక్తదానం చేస్తున్న యువజన నాయకుడు చిన్నయ్యనాయుడు


పాశర్లపూడిలో చీరలు పంచుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ కొండలరావు

కొత్తపేట/అంబాజీపేట/మామిడికుదురు/ఆలమూరు/పి.గన్నవరం: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని కొత్తపేటలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ విళ్ల మారుతీప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆ సమయంలో స్థానిక గోగివారిపేటకు చెందిన పేషెంట్ నక్కా నాగరాజుకు అత్యవసరంగా రక్తం అవసరం కాగా యువజన సంఘం నాయకుడు నిమ్మకాయల చిన్నయ్యనాయుడు రక్తదానం చేశారు. వాడపాలెంలోనూ చిరంజీవి మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అంబాజీపేటలో చిరు–పవన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ ఎదురుగా చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహించారు. చిరు–పవన్ సేవా సమితి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు చీరలు, దుస్తులు, నిరుపేదలకు గొడుగులు పంపిణీ చేశారు. కొర్లపాటివారిపాలెంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. మామిడికుదురు మండలం పాశర్లపూడిలో నగరం ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్ముల కొండలరావు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అప్పనపల్లి గాం. దీబొమ్మ సెంటర్‌లో రాజోలు తాలూకా చిరంజీవి సేవా సమితి అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ కేక్ కట్ చేశారు. ఆలమూరు మండలం సంధిపూడిలో పద్మభూషణ్ చిరంజీవి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు. అలాగే పినపళ్ల, పెదపళ్ల, మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల తదితర గ్రామాల్లో చిరంజీవి అభిమానులు సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. పి.గన్నవరంలోని చాకలిపాలెం చిరు సేవాసమితి అధ్యక్షుడు కందాల చంటి ఆధ్వర్యంలో మంగళవారం పి.గన్నవరం మూడు రోడ్ల సెంటర్లో పేదలకు, పంచాయతీ స్వీపర్లకు, రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం


సమావేశంలో మాట్లాడుతున్న జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ వాసు

మామిడికుదురు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ జక్కంపూడి వాసు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము సూచించారు. అప్పనపల్లిలో మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించి వారిలో చైతన్యం తీసుకు రావాలన్నారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలిచే విధంగా వారిని చైతన్యవంతుల్ని చేయాలని వాసు, రాము సూచించారు. సమావేశంలో సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ, పీఏసీఎస్ చైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి, దేవస్థానం మాజీ చైర్మన్ పిచ్చుక చిన్న, పార్టీ నేతలు గెడ్డం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి


పల్లిపాలెంలో నిర్వహించిన దివ్యాంగుల సమావేశం

సఖినేటిపల్లి: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోనసీమ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ మెంబర్ సవరపు రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం పల్లిపాలెంలో కోనసీమ దివ్యాంగుల హక్కుల జేఏసీ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ మెంబర్ పొన్నాల పరమేష్ అధ్యక్షత వహించారు. గ్రామంలో వినికిడి, మాట్లాడలేని సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ తక్షణం వైద్య సేవలు అందించాలని రమేష్ కోరారు. ఒకే ఇంట్లో తండ్రితో పాటు, కుమారుడు, కుమార్తె వినికిడి సమస్యతో బాధపడుతున్నారని, వీరికి ప్రభుత్వం సాయం చేయాలని కోనసీమ జేఏసీ కోరింది. కాగా పింఛన్ రూ.మూడు వేలు నుంచి రూ.ఆరు వేలకు పెంచాలని, దివ్యాంగుల కుటుంబాలకు 35 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయాలని, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. ఉప సర్పంచ్ చింతా ముత్యాలరాజు, బొమ్మిడి నరసింహస్వామి, సలాది మూర్తి, పితాని ఏసుబాబు పాల్గొన్నారు.

ఓట్ల నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ముక్కంటి

ఆత్రేయపురం: ఓట్ల నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించాలని ఆర్‌డీవో ఎం.ముక్కంటి బీఎల్వోలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం బీఎల్వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డెత్, మైగ్రేషన్, డూప్లికేట్, కొత్త ఓట్ల నమోదు విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్ఐ భవానీ, బీఎల్వోలు పాల్గొన్నారు.

మోరిలో వినాయక విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు

సఖినేటిపల్లి: మండలంలోని మోరి మెయిన్‌లో ఈ నెల 28న వరసిద్ధి వినాయక నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన పేరాబత్తుల వెంకటరత్నం, లక్ష్మీపోసికుమారి దంపతులు విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. ప్రతిష్ఠ సందర్భంగా భక్తులకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, వైద్యులు, పలువురు ప్రముఖులు ఇచ్చిన విరాళాలతో గుడి నిర్మాణం చేపట్టినట్టు, అలాగే దాతల సహకారంతో ఆలయ సింహద్వారం, స్వామి విగ్రహం, స్వామికి వెండి కిరీటం, పంచలోహ ఉత్సవ విగ్రహం, వెండి శఠగోపం సమకూర్చుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రకటన


నా క్లయింటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బీమవరం వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీమతి అల్లూరి దీప్తి ప్రశాంతి భర్త కాశీ విశ్వనాధరాజు మార్టిగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తి పై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. రాజోలు సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం. 2432/2023, మల్కిపురం మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఆర్.యస్. నం.245/4,ఎ, 0.16 సెంట్ల స్థలానికి హద్దులు తూర్పు: ముప్పర్తి మహాలక్ష్మి భూమి, పడమర: వృయ్యూరి నరసింహరాజు భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అల్లూరి రామభద్రరాజు భూమి.
పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.బి.ఎల్.
అడ్వకేటు, పాలకొల్లు, సెల్ : 9490433732

లోపాలు దిద్దుకుంటూ ముందుకు వెళ్లాలి


కొత్తపేట ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో రాఖీ కడుతున్న రజని

కొత్తపేట: సమాజంలో ప్రతి ఒక్కరి పాత్రను సాక్షి స్థితిలో చూడాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రీజనల్ (4 జిల్లాల) ఇన్‌చార్జ్ రజని అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కొత్తపేట శాఖ మందిరంలో మంగళవారం సాయంత్రం రాఖీ కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రజనీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురు అన్నలకు నుదుటన తిలకం దిద్ది, రాఖీ కట్టి, స్వీటు తినిపించారు. ఆమె మాట్లాడుతూ ఇతరుల విషయాలను గమనించకుండా మనల్ని మనం గమనించుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఎంతో విలువైన జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్థానిక శాఖ సభ్యులు బిందు, కుమారి, అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


గుడిమూల శివాలయం రోడ్డులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని రోడ్డుపై పడిపోయిన యువకులు

సఖినేటిపల్లి: మండలంలోని గుడిమూల శివాలయం రోడ్డులో సోమవారం బైక్ పై వెళుతున్న ఇద్దరు యువకులు రోడ్డు మార్జిన్‌లోని విద్యుత్ పోల్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో బైక్‌తో సహ రోడ్డుపై పడి, తీవ్ర గాయాలైన ఇరువురినీ స్థానికులు 108 అంబులెన్స్‌లో రాజోలు ఏరియా ఆసుపత్రికి తరలించారు. గొంది నుంచి గుడిమూల ఏటిగట్టు వైపునకు బైక్‌పై వీరు వెళుతున్నట్టు, గొంది ఏటిగట్టున వీరబ్రహ్మం ఆలయం వద్ద నివాసితులు ఎస్.పండు, వై.వినాయక్‌లుగా గుర్తించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మాకు మమతానురాగాలు అందించి,
మాకు కుటుంబ బంధాలు, విలువలు నేర్పి
సమాజంలో మమ్మల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దిన
శ్రీ పోతంశెట్టి లక్ష్మీకాంతం గారి
అకాల మరణం మాకు తీరనిలోటు.
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

శ్రీమతి పోతంశెట్టి లక్ష్మీకాంతం గారు
జననం : 1940 మరణం : 13-08-2023

భర్త : పోతంశెట్టి సీతారెడ్డి

కుమారులు : పోతంశెట్టి లక్ష్మీనారాయణరెడ్డి (శ్రీ మారుతి డోర్స్ - విండోస్) — కోడళ్ళు : విమల (లేటు)
రాజపురస్కార్ అవార్డు గ్రహీత పోతంశెట్టి కనికిరెడ్డి M.Com., IRPM — రాజేశ్వరి B.A.,
గౌ॥ అధ్యక్షులు ఉమ్మడి తూ.గో.జిల్లా టింబర్ - సామిల్ మర్చంట్స్ అసోసియేషన్
పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి M.Sc. B.Ed., PGDMM — సుజాతారాణి B.A.,

కుమార్తె: పడాల సుశీల — అల్లుడు : బుల్లి కొండారెడ్డి (రావులపాలెం టౌన్ టీడీపీ అధ్యక్షులు)

మనుమలు : పోతంశెట్టి రవికుమార్‌రెడ్డి - అచ్యుత రామకుమారి,
పోతంశెట్టి చిరంజీవిరెడ్డి M.A., - కృష్ణవేణి (శ్రీమారుతి టింబర్ డిపో)
పడాల వేణుసుధాకర్‌రెడ్డి MBA - సుశీల, B.Sc., శ్రీ ముకుందరెడ్డి పాలీ, బలభద్రపురం,
పోతంశెట్టి సాయిక్రిష్ణ హేమంత్‌రెడ్డి B.Tech., Tech Lead - TCS
మనుమరాళ్లు : తేతల పద్మజ B.A., - వీర్రాజు, M.Tech., Geosal Associates (HYD)
పడాల శ్రీదేవి - శ్రీరామరెడ్డి శ్రీదేవి టింబర్ డిపో
తేతలి లక్ష్మీ ప్రవీణ B.Tech., - అనిల్‌కుమార్‌రెడ్డి B.Tech., M.S. శ్రీ విశ్వప్రియ ఎక్స్‌పోర్ట్స్, కాకినాడ
మునిమనుమలు, మనుమరాండ్రు : వెలగల ఇందిరా వైష్ణవిరెడ్డి B.Tech., - నారాయణరెడ్డి B.Tech.,
ఆర్యన్ కార్తీక్‌రెడ్డి (B.Tech), లక్ష్మి వినయ్‌రెడ్డి, హర్షిణి, సంకీర్తన
క్రాంతి ప్రతిమ, శ్రీ వర్థిక రషిత, అక్షర మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకార్యం : ది. 23-08-2023 బుధవారం నాడు రావులపాలెంలోని మా స్వగృహము నందు జరుగును